24న ఆర్యాపురం బ్యాంక్ సాధారణ మహాజన సభ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ది ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 104వ సాధారణ మహాజన సభ ఈనెల 24న రాజమహేంద్రవరం ఎస్‌కెవిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు బ్యాంక్ పాలకవర్గ చైర్మన్ గిరజాల రామకృష్ణతులసి తెలిపారు. బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ వివరాలు వెల్లడించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సాధారణ మహాజన సభకు బ్యాంక్ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ ఏడాది మార్చి 31నాటికి రూ.1094.55 కోట్ల వ్యాపారంతో ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూ 16 బ్రాంచీలతో పురోగతిలో ఉందన్నారు. బ్యాంక్ ఆర్థిక పరిస్థితి పటిష్టంగా ఉందని, ఎన్‌పిఎ కారణంగా డివిడెంట్ పేమెంట్ విషయంపై ఆర్‌బిఐని సడలింపు కోరుతూ అభ్యర్ధన చేశామని వివరించారు. బ్యాంకులో 95,081 మంది సభ్యులుగా ఉన్నారన్నారు.

అనుమతి లేకుండా...ఆక్వా సాగు

- రొయ్యల వ్యర్థాలతో దుర్గంధం
- వరి పంటపై తీవ్ర ప్రభావం
- చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా సాగు చేస్తున్నారు. చెన్నైలోని సెంట్రల్ ఆక్వా కల్చర్ అథారిటీ (సిఎఎ)తో పాటు రాష్ట్ర స్థాయిలో అథారిటీ నుంచి అనుమతి తీసుకున్న తర్వాత సాగుకు చర్యలు చేపట్టాలి. కాని జిల్లాలో చాలా చోట్ల ఈ నిబంధన అమలు కావట్లేదు. అక్వా సాగులో విడిచిపెట్టే వ్యర్థాల వల్ల వాతావరణ కాలుష్యంతో పాటూ చెరువుల చెంతన ఉన్న పంటలపై తీవ్ర ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనధికార సాగుపై అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 65 వేల ఎకరాల్లో రొయ్యలు, చేపల చెరువుల సాగు జరుగుతుంది. కోనసీమ జిల్లాలో అత్యధికంగా 34వేల ఎకరాల సాగు జరుగుతుండగా, మిగిలిన 31 వేల ఎకరాలు తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల్లో సాగవుతుంది. అనధికారికంగా మరో మూడు వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతున్నట్లు సమాచారం. గత ఏడాది ఉప్పలగుప్తం, తాళ్ళరేవు, అమలాపురం ప్రాంతాలలో అనధికార చెరువులను గుర్తించి వంద మందికి పైగా రైతులకు అప్పటి ఉన్నతాధికారి చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ ఈ ఏడాది అనధికారికంగా సాగు చేసే వారి సంఖ్య మరింత పెరగడం ఆందోళనకరమైన విషయం.

అమలుకు నోచుకోని సాగు నిబంధనలు

రొయ్యల చెరువులు సాగు చేసే రైతులు ముందుగా న సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత తహాశీల్దార్ మత్య, వ్యవసాయ, వాతా వలన శాఖ అధికారులు మొదట పరిశీలించి నివేదికను జిల్లా అధికారులకు పంపిస్తారు. అనంతరం జిల్లా కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆ నివేదికను కలెక్టర్ అనుమతి కోసం పంపిస్తుంది. కలెక్టర్ అనుమతి ఇచ్చిన తర్వాతనే సాగు చేపట్టాలి. జిల్లాలో వందలాదిమంది రైతులు ఈ నిబంధనలు నీళ్ల వదిలి సాగు చేస్తున్నారు అధికారులు కూడా పర్యవేక్షణ చేయడం లేదు, రొయ్యల చెరువుల్లో భారీగా రసాయనాలు వినియోగిస్తుండడంతో తాగునీటి వనరులు కలుషితం అవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆక్వా జోన్ల పేరుతో ప్రభుత్వం నిబంధనలు అమలు చేస్తుంది. జోన్ల వెలుపల ఉన్న చెరువులకు అనుమతులు రద్దు చేయడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీలు రాయితీలకు మంగళం పలుకుతుంది. అయినప్పటికీ కొంతమంది ధన అర్జనే ధ్యేయంగా సాగుకు ఉపక్రమిస్తున్నారు

తాళ్లరేవులోని ఓ అనధికార ఆక్వాచెరువు

కాలుష్యంతో బెంబేలు

ఆక్వా సాగు వల్ల వాతావరణం తీవ్రంగా కాలుష్యమవుతోంది. కోనసీమ, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ గ్రామీణ ప్రాంత ప్రజలు పలు వ్యాధులతో మంచం పడుతున్నారు. ఉప్పునీటిని ఉపయోగించడం వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో బావుల్లో నీరు ఉప్పగా మారడంతో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆక్వా చెరువుల అనంతరం ఆ భూమి ఎందుకు పనికిరాకుండా పోతుంది. ఆ పరిసర ప్రాంతాల భూములు సైతం చౌడుబారుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో పంటబోదెల్లోకి ఆక్వా చెరువు వ్యర్థాలను వదిలేయడంతో కాలుష్యమవుతున్నాయి. సాగునీటికి ఉపయోగపడకుండా పోతున్నాయి.

వరి సాగుపై తీవ్ర ప్రభావం

ఆక్వా దుష్ప్రభావాలు వరిపై ఎక్కువగా ఉన్నాయి. రొయ్యల చెరువుల నుంచి విడుదలచేస్తున్న వ్యర్థాలు మురుగు కాలువలు, పంటబోదెల్లోకి విడిచిపెడుతున్నారు. ఫలితంగా వరి పంటలు నాశనమవుతున్నాయి. అంతేకాకుండా మత్స్య సంపద దెబ్బ తింటోంది. దీంతో సన్న, చిన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాజకీయంగా పలుకుబడి ఉన్న బడా ఆక్వా రైతుల జోలికి అధికారులు వెళ్లే సాహసం చేయలేకపోతున్నారు. ఫలితంగా చిన్న, సన్నకారు రైతులు విధిలేని పరిస్థితుల్లో వ్యవసాయానికి స్వస్తి చెప్పి ఇతర రంగాల్లో కార్మికులుగా, కూలీలుగా మారుతున్నారు. నిబంధనల విరుద్ధంగా జనావాసాల్లో సైతం చెరువులను సాగుచేయడంతో నానా ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

సమావేశంలో పాల్గొన్న సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు అరుణ్, మధు, నాయకులు

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని

27న వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ 27న వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వీటిని జయప్రదం చేయాలని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు టి.అరుణ్, టి.మధు పిలుపునిచ్చారు. శుక్రవారం శ్యామల సెంటర్ వద్ద ఉన్న సిపిఎం కార్యాలయంలో సిపిఐ, సిపిఎం నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అరుణ్, మధు మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా నిర్బంధం ఉందన్నారు. రాష్ట్రంలో కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెంచుతున్నారని విమర్శించారు. టెక్నాలజీ పెరిగిన తరుణంలో విద్యుత్ యూనిట్ రూపాయికి అందించొచ్చన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల ప్రజలకు కరెంట్ బిల్లు చుక్కలనే షాక్ కొడుతుందన్నారు. ఇప్పటికే స్లాబులు మార్చి భారం మోపారని, తాజాగా గత పదేళ్ల కాలంలో వాడుకున్న విద్యుత్‌కు బిల్లులు కట్టినా మళ్లీ సర్దుబాటు ఛార్జీల పేరుతో వచ్చే నాలుగు సంవత్సరాల్లో రూ.31 వేల కోట్ల భారం ప్రజలపై మోపనున్నారన్నారు. మే నెల బిల్లుల్లో 2014 సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు మళ్లీ యూనిట్‌కు 20 పైసలు, 2021 మేలో వాడిన విద్యుత్తు యూనిట్‌కు మరో 20 పైసలు, 2023 ఏప్రిల్ నెలలో ఉపయోగించిన కరెంట్ యూనిట్‌కు 40 పైసలు కలిపి మొత్తం 80 పైసలు చొప్పున జనం నెత్తిన భారం మోపిన జగన్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. విద్యుత్ రంగాన్ని అదానీ కంపెనీలకు కట్టబెడుతున్నారన్నారు. రాష్ట్రంలో 30 ఏళ్లపాటు వ్యవసాయానికి విద్యుత్ మొత్తం తయారు చేసే ఒప్పందం అదానీకి ఇచ్చారన్నారు. విదేశాల నుంచి బొగ్గు సరఫరా చేసేది, బొగ్గు రవాణా చేసే ఓడరేవులు, తాజాగా స్మార్ట్ మీటర్లు తయారు చేసేది సైతం అదానీకే కట్టబెట్టారన్నారు. కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టడం ద్వారా మోడీ, జగన్ లు తమ జేబులు నింపుకుంటున్నారని అన్నారు. ప్రజలపై ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ఉపసంహరించాలని, విద్యుత్ సంస్కరణల చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ధర్నాచౌక్ వద్ద ధర్నా చేసుకునేందుకు సైతం రాష్ట్ర ప్రభుత్వం అనుమతించడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై ధర్నాలకు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున అనుమతి ఇవ్వలేమని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల తమ సమస్యల పరిష్కారం కొరకు అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు ఆందోళన చేయడం పరిపాటి అని అన్నారు. ఢిల్లీలో పార్లమెంటు జరిగే సమయంలో అనేక ఆందోళనలు చేస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడం సబబు కాదన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాజమహేంద్రవరం నగర కార్యదర్శి బి.పవన్, పి.మురళి, సిపిఐ నగర కార్యదర్శి కొండలరావు, నాయకులు కె.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ ప్రచార యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జయకర్ మాట్లాడారు. యుటిఎఫ్ ఏర్పాటై 50 ఏళ్లు అయిన సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి విజయవాడ వరకు ప్రచార యాత్ర ఇచ్ఛాపురంలో శుక్రవారం ప్రారంభమైందన్నారు. అలాగే అనంతపురం జిల్లా హిందూపురం నుంచి విజయవాడ వరకు రెండవ ప్రచార యాత్ర ప్రారంభమైంది తెలిపారు. స్వర్ణోత్సవాల సందర్భంగా విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల అధ్యయనం కోసం ఈ రెండు ప్రచార జాతాలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నాయన్నారు. ప్రాథమిక విద్యారంగం ప్రాథమిక పాఠశాలలకు మూసివేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రాథమిక విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వాలతో చర్చించి చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఉపాధ్యాయులకు గొడ్డలిపెట్టుగా మారనున్న జిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవాల ప్రచార యాత్ర కార్యక్రమం జిల్లాలో 24న ప్రవేశించి 25 అనపర్తి నుంచి కాకినాడ జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, నాయకులు ఇవిఎస్ఎస్ఆర్.ప్రసాద్, విజయ గౌరీ, రమేష్ ,రవి, తాతారావు, ప్రకాష్ ,శ్రీనివాస్, విజయ్ బాబు అనిత తదితరులు పాల్గొన్నారు .

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని కమిషనర్ కె.దినేష్‌కుమార్ అన్నారు. ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఈ రోజు సిబ్బందితో కలిసి నగరపాలక సంస్థ కార్యాలయాన్ని శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిబ్బంది తమ సెక్షన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. అప్పుడే సిబ్బందిలో పనిచేసే సామర్థ్యం పెరుగుతుందన్నారు. కార్యాలయ ఆవరణను కూడా శుభ్రం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది కూర్చునే క్యాబిన్లు, టేబుల్‌ను శుభ్రంగా ఉంచుకోవాలని, దస్త్రాలను వరుసక్రమంలో సర్దుకొని ఉంచుకొంటే వెతుక్కునే పని వుండదన్నారు. 'మై కార్పొరేషన్ మై రెస్పాన్సిబిలిటీ' అనే నినాదంతో సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జి.సాంబశివరావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎ.వినూత్న, ఇఇ మదర్ షా అలీ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నేడు కోటిలింగాల ఘాట్ మొత్తం కోటిలింగాలపేట నుంచి నల్లా చానల్ వరకు ఆఫీసు సిబ్బంది, సచివాలయ కార్యదర్శులతో కలిసి శుభ్రం చేస్తామని తెలిపారు.

372 మంది గ్రేడ్ -3 విలేజ్ సర్వేయర్ల క్రమబద్ధీకరణ

ఎస్ఆర్‌లో నమోదు పట్ల ఉద్యోగుల హర్షం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో 372 గ్రామ సర్వేయర్ల సర్వీసును క్రమబద్ధీకరణ చేసి, వాటి వివరాలను సర్వీస్ రిజిస్టర్‌లో నమోదు చేశామని జెసి తేజ్‌భరత్ తెలిపారు. 2019లో నియామకమైన గ్రామ సర్వేయర్ల సర్వీస్ క్రమబద్ధీకరణ, సర్వీస్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు కోసం ఉద్యోగులు అర్జీ ఇచ్చారని జెసి తెలిపారు. ఈ సమస్యను సిసిఎల్ఎ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆ క్రమంలో జిల్లా సర్వే ల్యాండ్ అధికారి ద్వారా జిల్లాకు చెందిన 372 గ్రామ సర్వేయర్ల సర్వీస్ క్రమబద్ధీకరణ చేసి, వాటి వివరాలు సర్వీస్ రిజిస్టర్‌లో నమోదు చేసి సమస్యను పరిష్కరించామని తెలిపారు. అర్హత కలిగిన గ్రేడ్ -3 గ్రామ సర్వేయర్లకు గ్రేడ్ -2 గ్రామ సర్వేయర్ల ఉద్యోగోన్నతి కల్పించామన్నారు. దీనిపై సర్వేయర్ల సంఘం కార్యదర్శి పి.యామినిముఖర్జీ తదితరులు కలెక్టర్, జెసిలకు కృతజ్ఞతలు తెలిపారు. జెసి చేతుల మీదుగా వారు ఉత్తర్వులను తీసుకున్నారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక స్పందన(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జెసి ఎన్.తేజ్‌భరత్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉద్యగుల ప్రత్యేక గ్రీవెన్స్‌లో జెసి ఎన్.తేజ్‌భరత్, డిఆర్ఒ నరసింహంను ఉద్యోగుల నుంచి వినపత్రాలను స్వీకరించారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల నుంచి 7 అర్జీలను స్వీకరించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పాలనలో భాగస్వామ్యం అవుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారికి భరోసా ఇచ్చేందుకు ఈ ప్రత్యేక స్పందనను ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. నల్లజర్ల మండలం పోతవరం వివేకానంద ఎయిడెడ్ స్కూల్ కరస్పాండెంట్ నుంచి సర్వీస్ రిజిస్టర్ ఇప్పించాని నల్లజర్ల మండలం ఆసన్నపాలెం సిఎస్ఐ ఎయిడెడ్ పాఠశాలలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ఎస్‌జిటి టీచర్ ఎస్.సుగుణకుమారి అర్జీ పెట్టుకున్నారు. మెటర్నిటీ సెలవు జీతభత్యాలు ఇప్పించాలని సహకార శాఖలో జూనియర్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న కె.లీలశ్రీ వినతిపత్రం అందించింది. ఇతర శాఖల ఉద్యోగుల మాదిరిగా హెచ్ఆర్‌ను అందించాలని కొవ్వూరు మత్స్యశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న పి.కృష్ణవేణి అర్జీ పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒలు ఎస్.మల్లిబాబు, ఎ.చైత్రవర్షిణి, సిపిఒ ఎ.ముఖలింగం, ఎస్ఇపిఆర్ఎ బివి.ప్రసాద్, డ్వామా పీడీ పి.జగదాంబ, ఇతర జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

జెసి నుంచి పత్రాలను అందుకుంటున్న సర్వేయర్లు

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు

జిపిఎస్‌పై నల్ల బ్యాడ్జీలతో నిరసన

ప్రజాశక్తి - తాళ్లపూడి

జిపిఎస్ ఆర్డినెన్స్ తీసుకొచ్చిన ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ ఫ్యాప్టో ఇచ్చిన పిలుపుమేరకు తాళ్లపూడి మండలంలోని అన్ని శాఖల ఉద్యోగ ఉపాధ్యాయులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఉద్యోగులకు హాజరవడంతో పాటు భోజన విరామ సమయంలో ఆయా కార్యాలయాల ముందు నిరసనలు వ్యక్తం చేశారు. ఎపిటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు దున్నా దుర్గారావు నల్ల బ్యాడ్జీతో పాటు నల్లని కండువా కప్పుకుని విధులకు హాజరయ్యారు. మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు నిరసనలో పాల్గొన్నారు. జిల్లా సిపిఎస్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జోడాల వెంకటేశ్వరరావు జిపిఎస్ వల్ల ఉద్యోగులకు కలిగే నష్టాలను వివరించారు. డిప్యూటీ తాసిల్దార్ ఆహ్మద్ మాట్లాడుతూ ఒపిఎస్ అమలు చేసే వరకు వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం : సిపిఎస్ ను రద్దుచేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎ.జాన్‌బాబు, జి.రవి, ఎస్‌కె.వలీ, సిహెచ్.తాతారావు, జి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని రంపఎర్రంపాలెం, ఇటికాయలపల్లి, కామరాజుపేట, కొత్తపల్లి, గోకవరం, తంటికొండ, వీరలంకపల్లి గ్రామాల్లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి హెల్త్ సర్వే చేశారు. ఈ కార్యక్రమాలను కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ తిరన్ పరిశీలించారు. సర్వేలో కుటుంబ సభ్యులను పరీక్షించే విధానం, కరపత్రాల పంపిణీ, ఆరోగ్యశ్రీ యాప్ రిజిస్ట్రేషన్, టోకెన్స్ పంపిణీ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. 30 నుంచి నిర్వహించే వైద్యశిబిరాల సేవలనుఉపయోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలేఖ్య, డాక్టర్ నిఖిత, ఎంబీహెచ్ఈఓ శంకర్, మూర్తి, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో వేగేశ్వరపురం సచివాలయం-1 పరిధిలో జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శి నాగాంజనేయులు, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని గంగంపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఉండూరి శ్రీను, వేములూరి ఉమాబాబు, సోమల రాఘవ శుక్రవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ కండువాలు వేసి వారిని టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు నిజాయితీ, నిబద్ధత గల వ్యక్తి అనడానికి నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మద్దతు తెలపడమే నిదర్శనమన్నారు. అందులో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో అనేక మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు దీక్షా శిబిరం వద్దకు వచ్చి పార్టీలోకి చేరుతున్నారన్నారు. చంద్రబాబుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసే వైసిపి ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు పాల్పడుతుందన్నారు. అందరి మద్దతుతో త్వరలోనే చంద్రబాబు విడుదల అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ, కార్యదర్శి సాలపు నలమహారాజు, ఉంగరాల రాము, బత్తుల సత్తిబాబు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కోట సూరిబాబు, మిండి నరేంద్ర, రాయి సాయి, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి- చాగల్లు

మండలంలోని బ్రాహ్మణగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న నందిగంపాడు, దారవరం గ్రామాల్లో శుక్రవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా సర్వే నిర్వహించారు. ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 30 ఏళ్ల పైబడిన వారికి బిసి, మధుమేహం, రక్త శాతం, మలేరియా, డెంగీ పరీక్షలను నిర్వహించారు. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ మూడో తేదీ వరకు జరిగే ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బ్రాహ్మణ గూడెం పిహెచ్‌సి వైద్యాధికారి కె.నిశిత తెలిపారు. ఆయుష్మాన్ భవన కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్య కార్డును అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందుకు పాడు సర్పంచ్ కుదప రాంబాబు, దారవరం సర్పంచ్ ఎం.రవికుమార్ డాక్టర్ పిఆర్ఎల్.దేవి, ఎంపిహెచ్ఇ డిసిహెచ్ శ్రీనివాస్, పిహెచ్ఎన్‌లు వి.పద్మ, ఎం.రామచంద్రరావు, ఎం.రాజశేఖర్, డివి.రామకృష్ణ, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



కొనసాగుతున్న టిడిపి దీక్షలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

చంద్రబాబును ఏదొక విధంగా జైలులో ఉంచాలనే దురుద్దేశంతో అక్రమ కేసులు పెడుతూ వైసిపి ప్రభుత్వం కుట్ర రాజకీయాలు చేస్తోందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర కార్యదర్శులు కాశి నవీన్‌కుమార్, వాసిరెడ్డి రాంబాబు, జనసేన పార్టీ నాయకులు అనుశ్రీ సత్యనారాయణ, వై.శ్రీను, జామి సత్యనారాయణ తదితరులు అన్నారు. స్థానిక కోరుకొండ రోడ్డు క్వారీ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 10వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం జరిగిన ఈ దీక్షా శిబిరానికి జనసేన పార్టీ నాయకులు వచ్చి సంఘీభావం తెలిపారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా సంయుక్త పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉండ్రాజవరం: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా శుక్రవారం సత్యవాడలో నిరసన దీక్ష నిర్వహించారు. టిడిపి నిడదవోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కెఎస్.జవహర్ హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నిడదవోలు పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ భూపతిరాజు రవివర్మ, టిడిపి ఉండ్రాజవరం మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, పి.వెంకట సుబ్బారావు, బుగ్గే శివరామకృష్ణ శాస్త్రి, ఎంపిటిసి సభ్యులు ఇసుకపల్లి ప్రభావతి, ఉప సర్పంచ్ పి.ప్రసాదరాజు, అతికాల శ్రీను పాల్గొన్నారు.

పెరవలి మండలం తీపరులో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా శుక్రవారం టిడిపి సీనియర్ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ జగదీక్ష ప్రారంభించారు. ఈ జలదీక్షలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని మద్దతు తెలిపారు.

తాళ్లపూడి మండలంలోని తిరుగుడు మెట్టలో టిడిపి, జనసేన పార్టీల ఆధ్వరయంలో రిలే దీక్షలు ప్రారంభమయ్యాయి. ఇరు పార్టీల నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ దీక్షల్లో టిడిపి నాయకులు అన్నమరెడ్డి సత్తిబాబు, కొటారు రామకృష్ణ, ఎద్దు రమేష్, పాటూరి భార్గవ, జనసేన నాయకులు ఏసులంక తాతారావు, పోతుల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

నారాయణరావుకు సన్మానం

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ బిఇడి కళాశాలల కరస్పాండెంట్స్ అండ్ ప్రిన్సిపల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఈసీ మెంబర్‌గా నియమితులైన గంధం నారాయణరావును శుక్రవారం ఘనంగా సన్మానించారు. యూనివర్సిటీ సెమినార్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విసి కె.పద్మరాజు హాజరయ్యారు. అసోసియేషన్‌ను ఉద్దేశించి మాట్లాడారు. గంధం నారాయణరావు విద్యారంగంలో 35 ఏళ్లుగా విశేష సేవలందించారన్నారు. ప్రస్తుతం లిటిల్ రోస్ విద్యాసంస్థల చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని, అలాగే ఆదికవి నన్నయ యూనివర్సిటీ బిఈడీ కాలేజెస్ కరస్పాండెంట్స్ అండ్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్‌కు గౌరవ అధ్యక్షులుగా సేవలందిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ రంగంలో విద్యావేత్తగా అనుభవం ఉన్న గంధం నారాయణరావు యూనివర్సిటీ ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులు కావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి డీన్ కె.శ్రీరమేష్, ఎడ్యుకేషన్ బిఓఎస్ చైర్మన్ డాక్టర్ కె.సుబ్బారావు, ఆదికవి నన్నయ యూనివర్సిటీ బిఈడీ కాలేజెస్ కరస్పాండెంట్స్ అండ్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.శివకుమార్, వైస్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణ, సెక్రటరీ సువర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ కోర్ట్ నిర్మాణానికి విరాళం

రాజమహేంద్రవరం : డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలంలోని జడ్‌పిహెచ్‌ఎస్‌లో చదివి యుఎస్‌ఎలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కుడుపూడి శ్రీనివాస్, పడాల వెంకటశ్రీరామారావు, బులుసు వీరేంద్రబాబు పాఠశాలలో బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణం కోసం రూ.1.60 లక్షల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుడుపూడి శ్రీనివాస్ బాస్కెట్ బాల్ స్తంబాలు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రేవు సౌరెడ్డి, వీధి సురేష్‌బాబు, ఆకుల వెంకటేశ్వరరావు, చెరుకూరి రామకృష్ణ, పీడీ రవికుమార్, పాఠశాల అభివృద్ధి కమిటీ మెంబర్ రాయపురెడ్డి బాబి తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

తాళ్లపూడి : ప్రజల అవసరాలను తీర్చడమే ధ్యేయంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్న ఘనత జగనన్న ప్రభుత్వానిదేనని ఎంపిపి జొన్నకూటి పోసిరాజు అన్నారు. మండలంలోని పెద్దేవంలో 1వ వార్డు ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.10లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం భూమి పూజ చేసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్, వైసిపి జిల్లా నాయకులు తోట రామకృష్ణ సచివాలయ కన్వీనర్ వార్డు, సభ్యులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

హత్య కేసులో మరో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-అమలాపురం

ఉప్పలగుప్తం మండలం పొలిశెట్టి రామకృష్ణ కిషోర్ హత్యకు సంబంధించి పోలీసులు మరో ముగ్గురు నిందితులను అరెస్ట్‌చేశారు. వివరాలను అమలాపురం డిఎస్‌పి వెల్లడించారు. ఉప్పలగుప్తంలో ఈనెల1న అదే గ్రామానికి చెందిన పొలిశెట్టి రామకృష్ణ కిషోర్ ను వ్యక్తిని కొందరు వ్యక్తులు హత్య చేసి అటుతో పాటు ఉన్న ఆధారాలు సాయిని త్రీవంగా గాయపరిచి పారిపోయిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను గురువారం సాయంత్రం అరెస్ట్ చేశామని అమలాపురం డిఎస్‌పి అంబికా ప్రసాద్ తెలిపారు. కొంకాపల్లికి చెందిన ఇందుగుల ఆనంద్ కుమార్, అల్లవరం మండలం గూడాల గ్రామానికి చెందిన మేడిద వెంకట రామకృష్ణ దొరబాబు, నూకల వెంకటేష్‌లను అరెస్ట్‌చేశామన్నారు. వీరి వద్ద నుంచి మోటార్ సైకిల్ ఒకటి స్వాధీనం చేసుకున్నామన్నారు.దీంతో ఇప్పటివరకు ఈ కేసులో 16 మందిని అరెస్ట్ చేశామని డిఎస్‌పి తెలిపారు. ఈ కేసులో ఇంకా కొంతమంది నిందితులను అరెస్ట్ చేయవలసి ఉందన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-మండపేట

మహిళ అదృశ్యంపై పట్టణ పోలీస్ స్టేషన్లో శుక్రవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక గొల్లపుంత కాలనీకి చెందిన తోట జయమ్మ ఈ నెల 21న ఉదయం ఆమె భర్త చెల్లితో వాలంటీర్ వద్దకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. చుట్టు ప్రక్కల బంధువుల ఇళ్లలో వెతికినా ఆమె ఆచూకీ లభ్యం కాకపోవడంతో భర్త యోహాను పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పట్టణ ఎస్‌ఐ కోన అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

65 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-జగ్గంపేట రూరల్

రామవరం జాతీయ రహదారిపై అక్రమంగా ఆటోలో రవాణా చేస్తున్న గంజాయిని జగ్గంపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జగ్గంపేట ఎస్‌ఐ నాగార్జున రాజు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం సాయంత్రం పాడేరు అటవీ ప్రాంతం నుంచి గంజాయిని తరలిస్తున్నట్లు తమకు వచ్చిన సమాచారం మేరకు రామవరం గ్రామ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీల్లో అనుమానంగా ఉన్న రెండు ఆటోలను పరిశీలించారు. అందులో 65 కేజీల గంజాయి ఆటోలో తరలిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఈ ఘటనలో 8 మందిని అరెస్ట్ చేశారు. నిందితులను, స్వాధీనం చేసుకున్న గంజాయి రెండు ఆటోలను నేడు కోర్టులో హాజరుపరుచనున్నట్లు సిఐ సూర్య అప్పారావు, ఎస్‌ఐ నాగార్జున రాజు లు తెలిపారు.

పోక్సో కేసులో నిందితునికి జైలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పోక్సో కేసులో నిందితునికి పదేళ్ల జైలు, జరిమానా విధిస్తూ పోక్సో స్పెషల్ కోర్ట్ జడ్జి ఎల్.వెంకటేశ్వర రావు శుక్రవారం తీర్పు ఇచ్చారు. 2017జూన్ 1న కొంతమూరు, సంహిత్ నగర్‌కు చెందిన సుంకర రామకృష్ణ అర్ధరాత్రి సమయంలో 11 సంవత్సరాల కూతురుపై లైంగిక దాడికి యత్నించాడు. ఈ ఘటనపై బాధితురాలు అమ్మమ్మకి తెలియజేసి రాజానగరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై అప్పటి డిఎస్‌పి (ఈస్ట్ జోన్) కె.రమేష్ బాబు సమగ్ర దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. జిల్లా పోక్సో కోర్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పితాని శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు. పోక్సో స్పెషల్ కోర్ట్ జడ్జి కేసు విచారణ అనంతరం నిందితునిపై నేరం రుజువు అయినందున పై విధంగా జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

ఏలేశ్వరం ఇన్‌ఛార్జి కమిషనర్‌గా శ్రీనివాస్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా ప్రస్తుత మేనేజర్ కె.శ్రీనివాసరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత కమిషనర్ కెఎ.కొండలరావు యలమంచిలి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆయనను చైర్‌పర్సన్ అలమండ సత్యవతి, వైస్ చైర్ పర్సన్లు శిడగం త్రివేణి, మసిరపు బుజ్జి, వైసిపి జిల్లా కార్యదర్శి అలమండ చలమయ్య, శిడగం వెంకటేశ్వరరావు అభినందించారు.

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అమలాపురం

వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ రాజు పుట్టినరోజు వేడుకలు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఒంటెద్దు వెంకన్న నాయుడు ఆధ్వర్యంలో పిఠాపురం ఫౌండేషన్ కువైట్ ఎన్నారై గ్రూప్ అధినేత మోకా సువర్ణ రాజు ఆర్థిక సాయంతో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు రూ.5వేల నగదు అందజేశారు. అమలాపురం తోట్లపాలెంకు చెందిన కొల్లు కనకదుర్గ అనారోగ్యంతో బాధపడుతోందన్న విషయం తెలుసుకున్న కోనసీమ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగవరపు పరశు రాముడు ఆధ్వర్యంలో మండలం, 5వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాధనాల విగ్నేశ్వర రావు, బొంతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

26న ఎస్‌ఎఫ్‌ఐ చలో కలెక్టరేట్

ప్రజాశక్తి-కాకినాడ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఈ నెల 26న చేపట్టిన చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం బాలాజీ చెరువు సెంటర్‌లోని పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.వరహాలు, ఎం.గంగాసూరిబాబు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి నేడు ప్రభుత్వ విద్యారంగాన్ని గాలికి వదిలేశాయన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను మొత్తం కార్పొరేటీకరణ, కేంద్రీకరణ, కాషాయీకరణ చేస్తోందని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని నూతన జాతీయ విద్యా విధానాన్ని మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్, సిద్ధు, లోవరాజు, వెంకటేష్, గోపాల్, సాయిత్, సంజయ్, చిన్ని, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పొరపాటు వ్యాఖ్యలపై సతీష్ విచారం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఇటీవల ఒక ప్రతికా సమావేశంలో నిషేధిత పదాలను పొరబాటున మాట్లాడినందుకు చింతిస్తున్నానని, మరల ఇటువంటి పొరబాటు జరుగకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తానని జనసేన నాయకులు దేగల సతీష్ విచారం వ్యక్తం చేశారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ధన్వంతరి నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుందరపల్లి గోపాలకృష్ణ సమక్షంలో ఆయన మాట్లాడుతూ ప్రజాజీవితంలో ఉన్న తనకు అన్ని సామాజిక వర్గాలూ సమానమేనని,. జరిగిన పొరబాటుకు చింతిస్తున్నానని ఆయా సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ప్రజలకు మన్ననపూర్వక క్షమాపణలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బడే కృష్ణ, పొన్నాడ సత్యనారాయణ, అట్ల సత్యనారాయణ, కొమ్మన తాతారావు, కోట ఉమా అచ్యుత రమణ, రామవరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సత్యవతి, రాజు మృతి టిడిపికి తీరని లోటు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు చిక్కాల సత్యవతి, 10వ డివిజన్ కమిటీ సభ్యులు తిక్కాడ రాజు మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సంతాప సభలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొండబాబు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే దీక్షలో చిక్కాల సత్యవతి మృతి చెందారని, సముద్రంలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి తిక్కాడ రాజు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, అంబటి చిన్నా, పలివెల రవి, కొల్లాబత్తుల అప్పారావు, బంగారు సత్యనారాయణ, ఒమ్మి బాలాజీ, గుజ్జు బాబు, చింతా పేర్రాజు, పంతాడి రాజు, గదుల సాయిబాబా పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వడ్లమూరులో రూ.20 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, రూ.22 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. రూ.39 లక్షలతో ఇంటింటికీ కుళాయి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గుడిసాల సూరిబాబు, ఎంపిపి పెంకె వెంకటలక్ష్మి, వైఎస్ ఎంపిపి కంటే ప్రభావతి, మిరియాల రాజా, వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కంటే వీర రాఘవరావు, ఇనుకొండ వీర విష్ణు చక్రం పాల్గొన్నారు.

క్రీడలను ఎంపికైన క్రీడాకారులు

ముగిసిన నియోజకవర్గస్థాయి క్రీడలు

ప్రజాశక్తి - పెద్దాపురం

నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల బాలికలకు నిర్వహించిన క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. స్థానిక మహారాణి కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ పోటీల ముగింపు సభలో పెద్దాపురం ఎంఇఒలు శర్మ శివరామకృష్ణ చౌదరి, ఎంఇఒలు శివరామకృష్ణ, పుల్లయ్య మాట్లాడుతూ బాలురకు గురువారం, బాలికలకు శుక్రవారం ఈ పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీలను ద్వార్యగడ్డ బంగార్రాజు ఆధ్వర్యంలో, కన్వీనర్ వరసదనం, ఉమా మహేశ్వరరావు, వెంకటేష్, విశ్వేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, ఇబ్రహీం, వీరబాబు, శ్రీనివాస్, సునయన, జయలక్ష్మి, అరుణ, రవి, లక్ష్మి, శేఖర్ తదితరులు పర్యవేక్షించారన్నారు.

మృతుల కుటుంబాలకు నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-రామచంద్రపురం

పొలిశెట్టి లక్ష్మీ సుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ఫౌండేషన్ ద్వారా డొక్కా సీతమ్మ ఆసరా పథకం తరఫున నియోజకవర్గంలో చనిపోయిన మంది మృతుల కుటుంబాలకి శుక్రవారం నిత్యావసర సరుకులను అందజేశారు. అన్నయ్యపేటకు చెందిన కుర్రాడిరి, పాతకోటకు చెందిన జనిపెల్ల పెద్దవెంకటరావు, గుమ్మడి అనసూయ, ఎండగండి గ్రామస్తుల పలివెల మంగయమ్మ, వందు సుబ్బారావు, లూకా శేష, సత్యనాదకు చెందిన కాంట్రాక్టర్ మోహన్, దంగేరు గ్రామానికి చెందిన తిరుదే గోవిందు జలివల మరణించగా వారి కుటుంబ సభ్యులను ట్రస్ట్ చైర్మన్ పొలిశెట్టి చంద్రశేఖర్, అన్నయ్య పొలిశెట్టి శ్రీనివాస్ పరామర్శించి వారికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ఎస్‌పిఎఫ్ కీలకం

ప్రజాశక్తి-రాజోలు

ప్రభుత్వ ఆస్తులు, ముఖ్యమైన వ్యక్తుల రక్షణలో ఎపి ప్రత్యేక రక్షణ దళం కీలక భూమిక పోషిస్తోందని ఎస్‌పిఎఫ్ రాజమహేంద్రవరం కమాండెంట్ డాక్టర్ కొండా నరసింహారావు అన్నారు. శుక్రవారం రాజోలు మండలం పొదలాడ శుభమ్ గ్రాండ్ నందు నిర్వహించిన దర్బార్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఆయన పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జరిగిన దర్బార్ లో ఆయన మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో ఉన్న ఒఎన్‌జిసి బావుల వద్ద గ్యాస్ నిర్వహణ ఎటువంటి ప్రమాదాలు, విధ్వంసాలు, దొంగతనాలు జరగకుండా, మెటల్ ప్లాంట్‌లో పెట్రోలింగ్ చేస్తూ నిరంతరం సాయుధ దళాలతో ఎస్.పి.ఎఫ్ పహారా నిర్వహిస్తోందన్నారు. అనంతరం సిబ్బంది విధివిధానాలు, కర్తవ్యాలపై అవగాహన కల్పించారు. అసిస్టెంట్ కమాండెంట్ ఒ.కృష్ణయ్య, ఇన్‌స్పెక్టర్ ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

కమాండెంట్‌ను సత్కరిస్తున్న సిబ్బంది

ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో మార్పులు

కాకినాడ : ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో వినూత్న మార్పులు తీసుకొస్తున్నామని జెఎన్‌టియు విసి జివిఆర్ ప్రసాద్ రాజు తెలిపారు. శుక్రవారం సెనేట్ హాల్లో యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 15వ అనుబంధ కళాశాలల ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకుల జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విసి మాట్లాడారు. రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ఒఎస్‌డి డి.కోటేశ్వరరావు, యుసిఇకె ప్రిన్సిపల్ ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

వేలంపాట ద్వారా ఆదాయం

తాళ్లరేవు : శిథిల స్థితికి చేరుకున్న రెండు పాఠశాలలకు శుక్రవారం వేలం నిర్వహించారు. సుంకరపాలెం పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి సుధా అధ్యక్షతన వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన నాగుబత్తుల వెంకటేశ్వర్లు హెచ్చు పాట ద్వారా వేలం దక్కించుకున్నారు. మోడల్ స్కూల్‌కు వేలం నిర్వహించగా కొల్లు శ్రీనివాస్ రూ.91 వేలకు వేలం దక్కించుకున్నారు. సూపరింటెండెంట్ మోహన్ కృష్ణ, రెడ్డి బాబు, కార్యదర్శి నున్న శంకర నారాయణ, సురేష్ పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీలో తనిఖీ

ఏలేశ్వరం : ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌ను ఆర్‌జెడి డాక్టర్ సి.కృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీల్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగడ ప్రయాగమూర్తి, సిబ్బంది కళాశాల రికార్డులు పూర్తిస్థాయిలో అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ విషయంలో రాజీ పడద్దని సూచించారు.

అర్హులందరికీ సంక్షేమం

ఉప్పలగుప్తం : సిఎం జగన్ పాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్ న్నారు. ఉప్పలగుప్తం పంచాయతీ పేరాయిచెరువులో శుక్రవారం నిర్వహించిన గడప..గడపకూ కార్యక్రమంలో శ్రీకాంత్ పాల్గొన్నారు. ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, సర్పంచ్ సమ్మంగి మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఉప సర్పంచ్ మోకా శ్రీను, వైసిపి మండల అధ్యక్షుడు బిద్ది బాబ్జి పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఉరేసుకుని వ్యాపారి ఆత్మహత్య

ప్రజాశక్తి-యానాం

యానాం ప్రాంతంలో స్థానిక గోపాల్ నగర్ కి చెందిన కూరగాయల వ్యాపారి మాగాపు వీరభద్రరావు(55) గురువారం రాత్రి విష్ణాలయం వీధిలో ఉన్న తన కూరగాయల దుకాణంలో తాడుతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వికలాంగ విద్యార్థులకు సాయం

ప్రజాశక్తి-యానాం

ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ వికలాంగ ప్రత్యేక పాఠశాల విద్యార్థులకు సామాజిక బాధ్యతగా స్థానిక రీజెన్సీ జూనియర్ కళాశాల విద్యార్థులు రూ.10 వేలను అందించారని ప్రిన్సిపాల్ మార్గాండ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. విద్యార్థుల్లో సేవాభావం పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. విద్యార్థులను రీజెన్సీ సంస్థల చైర్మన్ డాక్టర్ జివిఎన్.నాయుడు అభినందించారు.

సాహితీ పురస్కారానికి శిఖామణి ఎంపిక

ప్రజాశక్తి-యానాం

శిఖామణి

యానాంకు చెందిన ప్రముఖ కవి, విమర్శకుడు, కవిసంధ్య సంపాదకుడు డాక్టర్ శిఖామణి పాలకొల్లుకు చెందిన బుంగా లలితా మాధవరావు స్మారక సాహితీ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు తమ తల్లిదండ్రుల పేరు మీద ఈ పురస్కారం ఏర్పాటు చేసినట్లు విశ్రాంత ఉపాధ్యాయుని బుంగా జెస్సికక శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 24న పాలకొల్లులో జరిగే పురస్కార సభలో శిఖామణికి రూ.20వేల నగదు, జ్ఞాపికను అందజేయనున్నట్లు సమాఖ్య అధ్యక్షుడు పోలిశెట్టి శ్రీ తెలిపారు. శిఖామణికి పలువురు అభినందనలు తెలిపారు.

In the Court of Honourable VI Addl. District Judge, Kakinada
A.S. No.24/2023

Between:
Penumalla Kameswari (Died) and Others ...Appellants

AND

Kanneedi Balarama Murthy and Others ...Respondents

TO: R-2: Kanneedi Papa, W/o. Balarama Murthy, Aged 61 Years, House Wife, Seetharamapuram, Tallarevu Mandal, Kakinada Dist.
R-5: Kanneedi Ravi Kumar, S/o. Balarama Murthy, Aged 31 Years, Agricultural Coolie, Seetharamapuram, Tallarevu Mandal, Kakinada Dist.

పై నెంబరు అప్పీలులో 2వ మరియు 5వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా పంపిన నోటీసులు మీరు తీసుకొనక తప్పించుకుని తిరుగుచున్నందున, కావున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. తేది.18-10-2023వ తేదీన వాయిదా వేసినారు. అదే రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు కావలసినది. హాజరుకాని యెడల మీపై ఏకపక్షంగా విచారించబడును. దీని ఎడల మీ వివరణ తెలియపరచవలెను.

విజయమూరి వెంకటరావు
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98865 50610

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 110/2022

Between:
బోనగిరి సత్యనారాయణ, S/o. చిన్న వెంకట్రావు, హిందు, వయస్సు 48 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 23-1-47, పెద్ద గొల్లపుంత, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు J.C.J.C. -వాది

మరియు

వెదురుపర్తి లింగరాజు, S/o. రామచంద్రమూర్తి, హిందు, వయస్సు 46 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 9-2-37, రధం వీధి, మండపేట మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. -ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రామిసరీ నోటు బాకీ మొబలగు అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించవలసి పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికీని మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయవలసి అర్డరు చేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 05-10-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి సదరు దావా వాయిదా పుర్చబడి అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అనగా ది. 05-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు వున్న అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకోవలసినదిగా తెలియజేయడమైనది. లేనట్లయితే మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించబడి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)

శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం అడ్వకేట్స్
ది.22-09-2023 అనపర్తి

దావా నోటీసు
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 20/2022

Between:
గుత్తం సూర్యకుమారి, W/o. రామకృష్ణ, హిందు, వయస్సు 38 సం॥లు, గృహిణి, R/o. Door No. 14-105, దుర్గమ్మ గుడి వీధి, ఏడిద కొత్తూరు గ్రామం, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు J.C.J.C. -వాది

మరియు

దినిబిల్లి పైడియోయిడు, S/o. దినిబిల్లి పోతినాయడు, హిందు, వయస్సు 58 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 5-9-29, ఆంధ్రాబ్యాంకు వీధి, తాళ్ళరేవు, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. -ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన తనఖా బాకీ మొబలగు అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించవలసి పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికీని మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయవలసి అర్డరు చేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 16-10-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి సదరు దావా వాయిదా పుర్చబడి అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అనగా ది. 16-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు వున్న అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకోవలసినదిగా తెలియజేయడమైనది. లేనట్లయితే మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించబడి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)

శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం అడ్వకేట్స్
ది.22-09-2023 అనపర్తి

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరం నగర పంచాయతీ, నిలిపేటకు చెందిన కొవ్వూరి వీరలక్ష్మికి చెందిన రిజిస్ట్రేషన్ నెం. 322 లో 72.22 చ॥గ॥ నివేశన స్థలమునకు దస్తావేజు నెం. 3710/2010, ది. 10-09-2023వ తేదీన ఏలేశ్వరం నుండి కాకినాడ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికినచో ఈక్రింది అడ్రస్‌కి తెలియజేయగలరు.

కొవ్వూరి వీరలక్ష్మి
డో.నెం. 7-306/ఎ, నిలిపేట, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా
సెల్: 7569837378

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 254/2022

Between:
నేలిశెట్టి వెంకట రంగయ్య గుప్తా, S/o. చిన్న వెంకట సుబ్బయ్య, హిందు, వయస్సు 67 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 74-11-10, ప్రకాశ్ నగర్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి J.C.J.C. -వాది

మరియు

బల్లా సోమరాజు, S/o. మల్లేశ్వరరావు, హిందు, వయస్సు 40 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 14-9-2, పాటిమీద, సూర్యారావుపేట, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. -ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రామిసరీ నోటు బాకీ మొబలగు అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించవలసి పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికీని మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయవలసి అర్డరు చేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 27-09-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి సదరు దావా వాయిదా పుర్చబడి అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అనగా ది. 27-09-2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు వున్న అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకోవలసినదిగా తెలియజేయడమైనది. లేనట్లయితే మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించబడి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)

శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం అడ్వకేట్స్
ది.22-09-2023 అనపర్తి

దావా నోటీసు
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 111/2022

Between:
బోనగిరి నాగ కుమార్, S/o. చిన్న వెంకట్రావు, హిందు, వయస్సు 45 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 23-1-47, పెద్ద గొల్లపుంత, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు J.C.J.C. -వాది

మరియు

వెదురుపర్తి లింగరాజు, S/o. రామచంద్రమూర్తి, హిందు, వయస్సు 46 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 9-2-37, రధం వీధి, మండపేట మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. -ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రామిసరీ నోటు బాకీ మొబలగు అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించవలసి పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికీని మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయవలసి అర్డరు చేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 05-10-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి సదరు దావా వాయిదా పుర్చబడి అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అనగా ది. 05-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు వున్న అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకోవలసినదిగా తెలియజేయడమైనది. లేనట్లయితే మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించబడి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)

శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం అడ్వకేట్స్
ది.22-09-2023 అనపర్తి

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 255/2022

Between:
బల్ల సోమరాజు, S/o. వెంకటేశ్వరరావు, హిందు, వయస్సు 53 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 86-24/1, మంతెన గార్డెన్స్, వి.ఎల్.పురం, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి J.C.J.C. -వాది

మరియు

బల్లా సోమరాజు, S/o. మల్లేశ్వరరావు అనే మల్లిఖార్జునరావు, హిందు, వయస్సు 40 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 14-9-2, పాటిమీద, సూర్యారావుపేట, మండపేట మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. -ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రామిసరీ నోటు బాకీ మొబలగు అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించవలసి పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికీని మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయవలసి అర్డరు చేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 30-10-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి సదరు దావా వాయిదా పుర్చబడి అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అనగా ది. 30-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు వున్న అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకోవలసినదిగా తెలియజేయడమైనది. లేనట్లయితే మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించబడి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)

శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం అడ్వకేట్స్
ది.22-09-2023 అనపర్తి

ప్రకటన
మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి Cum జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ 1st క్లాస్ వారి కోర్టులో
O.S. No. 241/2021

బిట్వీన్:
శిరిగిన వెంకట రామారావు -వాది

మరియు

కొల్లంశెట్టి వెంకట దుర్గారావు -ప్రతివాది

పై నంబరు గల దావాను ప్రతివాది అయిన కొల్లంశెట్టి వెంకట దుర్గారావు, తండ్రి: బాలకృష్ణమూర్తి, మునిపల్లి (V), నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా నకు పై వాది శిరిగిన వెంకట రామారావు, S/o. వెంకట్రావు, వేలివెన్ను, ఉండ్రాజవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా అను వారు పై కోర్టులో ప్రామిసరీ నోటు దావా దాఖలు చేసినారు. సదరు దావాలో ఎన్నిమార్లు నోటీసులు పంపించినను మీరు కాలయాపన చేయుచున్నందున వలన ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయుటకై కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చినారు. కావున మీరు ది. 03-10-2023 కి వాయిదా. అరోజు ఉదయం 10.30 నిమిషములకు మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరు పరచి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు. లేని ఎడల మీ పరోక్షమునందు దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 03-10-2023

స్థలం: తణుకు **T.NEHRU,** Advocate
తేది: 19-9-23 Tanuku, Cell: 9441687559

గ్రామపంచాయతీ కార్యాలయం, మామిడికుదురు
మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఆ.క. నెం.3/2023 **టెండరు ప్రకటన** తేది:21-09-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, మామిడికుదురు గ్రామపంచాయతీ నందు ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు చేయుటకు వ్యక్తి సేవలు అవసరమై ఉన్నందున సీలు వేసిన టెండర్లు ఆహ్వానించడమైనది. ది. 21-09-2023 నుండి ది. 25-09-2023 తేది సోమవారం మధ్యాహ్నం గం॥ 2.00 ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సమర్పించవలెను. అదేరోజు గం॥ 3.00 లకు టెండర్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండర్లుకు షెడ్యూలునందు చూపిన విధముగా రుసుములు చెల్లించి టెండర్లు వేయవలెను.

క్ర.సం.	వివరములు	ధరావత్తు
1	ది. 01-10-2023 నుండి 30-09-2025 వరకు వ్యక్తి సేవలు వినియోగమునకు గ్రామపంచాయతీ నిర్దేశించిన పనులు చేయుట	రూ. 500/-

నోట్: 1. గ్రామపంచాయతీ నిధులు నిల్వలను బట్టి చెల్లింపు చేయబడును.
2. టెండరుదారు సర్పంచ్ / గ్రామ కార్యదర్శి వారి ఆదేశము ప్రకారం పని చేయవలెను.
3. టెండర్లు ఆమోదించుటకు, తిరస్కరించుటకు గ్రామపంచాయతీ యొక్క నిర్ణయంపై ఆధారపడి యుండును.
4. విద్యార్హత ఏదైనా డిగ్రీ పొంది ఉండవలెను.

సం/- గౌస్ మొహిద్దీన్ సం/- పి.వి.ఎస్.వి.ప్రసాద్
సర్పంచ్ పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, మామిడికుదురు గ్రామపంచాయతి, మామిడికుదురు